ప్రకాశం జిల్లా తేది:19.07.2024

ఒంగోలులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.... ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి

ఒంగోలులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గారు సందర్శించిన స్టేషన్ లోని పలు గదులను మరియు రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.

టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకున్న చర్యలను సమీక్షించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని,తగినన్ని బారికేడ్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, టౌన్ లో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మోడీఫై సైలెన్సర్లపై నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరియు వాహనధారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్గించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

ఎస్పీ గారి వెంట ట్రాఫిక్ సీఐ మాలకొండయ్య, SB సీఐ రాఘవేంద్ర మరియు సిబ్బంది ఉన్నారు.








